హృదయోపదేశము

హృదయోపదేశము అను ఆధ్యాత్మిక బైబిలు సత్యాలు మీ ఆత్మీయ యాత్రలో తోడ్పడగలవని మేము కోరుతున్నాము.

Email: info@wisdomfortheheart.in | Web : www.wisdomfortheheart.in

# వాగ్ధానం

అపొ. కార్య 1: 6-8

**పరిచయం:**

అపొస్తలుల కార్యములోని సంఘం మరియు నేటి అమెరికాలోని సంఘం మధ్య వ్యత్యాసం- అమెరికాలోని సంఘం చాల చలానాన్ని సృష్టిస్తోంది, అపొస్తలుల కార్యంలోని సంఘం ఒక ఉద్యమాన్ని సృష్టించింది. అసలైన ఒక సౌవార్తిక సంఘంకు అనేక కార్యక్రమాలున్నాయి గాని కొద్ది పాటి శక్తి మాత్రమేయుంది.

పరిశుద్ధాత్మ శక్తి దానిలో అదే ముగిసిపోదుగాని అది ప్రపంచమేలుకోల్పుకు దారితీయాలి. అది ప్రస్తుతం భిన్నంగా ఉంది- నా అధ్యాపకులలో ఒకరు ఇలా అనేవారు- "భూమి మీద సంఘం చాల విప్లవాత్మకమైన శక్తి. అయితే అది సిమెంటులో కూరుకొనిపోయింది."

అపొస్తలుల కార్యములకు "క్రియలు" లేదా చర్యలు యనే పేరుంది. ఈ గ్రంథాన్ని తెరిచిచూచినట్లయితే విశ్వాసులు తాము చేయవలసిన దానిని తక్షణము చేస్తారు. ఈ గ్రంథం మొదటి అధ్యాయంలో ప్రధాన కాపరి ఆజ్ఞాపించిన వాటిని ఆదిమ సంఘం పాటించింది. 8వ వచనం చూడండి:

> ***"అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను యూదయ, సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకు నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను."***

ఈవచనం ప్రకారం సంఘాన్ని దాని సభ్యత్వాన్ని బట్టి కొలవడం గాదు కాని, దేవుని ఉద్దేశ్యాన్ని అది సంపూర్తిగా నెరవేర్చిందా లేదా అనునదే ముఖ్యము.

బైబిలు ఎంత నేర్చుకున్నమనేది కాక ఎంత వరకు బైబిలులో జీవించి దానిని పాటిస్తూన్నమనేది నిజమైన విశ్వాసి జీవితము యొక్క ప్రామాణికతమైయుంటుంది.

గనుక కాలతీతమైన ఈ వాగ్ధానం, సవాలును మనం అవలోకిద్దాం!

**<u>ముందుమాట!</u>**

ఈ గ్రంథంలోని మొదటి అధ్యాయం, మొదటి ఐదు వచనాల ప్రకారం, శిష్యులు అనేక స్థలాలలో విస్తరించి ప్రభువు చేత బోధింపపడియున్నారు. ఆయన వారికి అప్పుడప్పుడు కనబడుతున్నాడు.

మనం మొదటి అద్యాయం 4వ వచనంలో ఇలా చదువుతాం:

> ***"ఆయన వారిని కలిసికొని ఈలాగు ఆజ్ఞాపించెను- మీరు యెరూషలేము నుండి వెళ్లక, నావలన వినిన తండ్రి యొక్క వాగ్దానము కొరకు కనిపెట్టుడి."***

ప్రస్తుతం తియోఫిలాకు లూకా వ్రాసిన మొదట ఉత్తరం ప్రకారం శిష్యులు ఒకగదిలో భుజించుటకు కూడు కొన్నప్పుడు ఈ మాటలు చెప్పబడినట్లు మనం గ్రహిస్తాం- ఇది అర్థం చేసుకోవడం చాల ముఖ్యం! లూకా 24: 42, 43.

శిష్యులు భోజనము చేయుచుండగా యేసుప్రభువు హఠాత్తుగా కనపడతాడు. వారు ఆయనకు కాల్చబడిన చేపలు వడ్డించారు. ఆయన వాటిని తీసుకొని వారి యెదుట భుజించాడు.

తదుపరి 45-47 వచనాలు చూడు:

*"అప్పుడు వారు లేఖనములు గ్రహించునట్లుగా ఆయన వారి మనస్సును తెరచి క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేచుననియు యెరూషలేము మొదలు కొని సమస్త జనములలో ఆయన పేరట మారు మనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడి యున్నది."*

ఆ పిమ్మట 48 నుండి 49 వరకు సాగిపొమ్ము:

**"ఈ సంగతులకు మీరే సాక్షులు, ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీ మీదికి పంపుచున్నాను. మీరు పైనుండి శక్తి పొందువరకు పట్టణములో నిలిచి యుండుడని వారితో చెప్పెను."**

ఇది ఒక పరిచయమైన భాగంగా అగపడుతుందా?

అపొస్తలుల కార్యములలో లూకా మొదటి అధ్యాయం మొదటి ఐదు వచనాలు తీసుకొని అవి సువార్త యొక్క ముగింపు, హెచ్చరికగా భావిస్తాడు.

అంత మంచిప్రశ్నగా అనిపించదు. అపొ. కార్య 1:6 చూడు

*"కాబట్టి వారు కూడి వచ్చినప్పుడు- ప్రభువా, యీ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా? అని ఆయనను అడుగగా ఆయన కాలములను సమయములను తండ్రి తన స్వాధీన మందుంచుకొనియున్నారు. వాటిని తెలిసికొనుట మీ పనికాదు."*

అది ఎంత తెలివి మాలిన ప్రశ్నయని మనం వెంటనే తలస్తాం. సీమోను పేతురు అడిగిన ప్రశ్న- ప్రభువా ఇప్పుడేనా?

ఇది ఒక మూగ ప్రశ్నయనిపిస్తోంది-ఎందుకుంటే అపొస్తలులు ఎక్కడ కూడుకున్నారో నాకు తెలిసియుంటే తప్ప!

నాల్గవ వచనంలో వారు ఒకగదిలో కూడుకున్నారు. అయితే 6వ వచనంలో వారు ఒలీవల కొండపై కూడుకొన్నారు.

అపొస్తలులు ఎక్కడ కూడుకొన్నారోయని మనకు ఎలా తెలుసు? మొట్టమొదటిగా, ప్రభువు తండ్రియొద్దకు ఆరోహణ మవ్వాలి ఆయన ఒక గది కప్పుపై నుండి ఆరోహణమవులేదు గాని ఒలీవల కొండపై నుండి ఆరోహణమయ్యాడు. వాస్తవానికి తొమ్మిదవ వచనము చూస్తే...

*"ఈ మాటలు చెప్పి వారు చూచుచుండగా ఆయన ఆరోహణమాయెను, అప్పుడు వారి కన్నులకు కనబడ కుండ ఒక మేఘము ఆయనను కొనిపోయెను."*

ఇప్పుడు 12 మరియు13 వచనాలు చూడు.

*"అప్పుడు వారు ఒలీవల వనమనబడిన కొండ నుండి యెరూషలేమునకు తిరిగి వెళ్లిరి. ఆ కొండ యెరూషలేము నకు విశ్రాంతిదినమున నడవదగినంత సమీపమున ఉన్నది. వారు పట్టణములో ప్రవేశించి తాము బసచేయు చుండిన మేడగదిలోనికి ఎక్కిపోయిరి."*

ఇక్కడ ఇది పూర్తిగా అపొస్తలుల ప్రశ్నకు కొత్త రూపాన్ని ఇస్తోంది. ప్రభువా ఇశ్రాయేలీయులకు నీవు ఎప్పుడు రాజ్యాన్ని పునరుద్ధారిస్తావు?

వారు ఎందుకు ఆ ప్రశ్న వేసారు? ఎందుకంటే యేసు క్రీస్తు బోధలను భూమిపై నున్న అక్షరార్థమైన దేవుని రాజ్యానికి (అది ఒకరోజు తప్పక వచ్చును) పోల్చి చూచారు. దేవుని రాజ్యాన్ని గూర్చిన పాత నిబంధన ప్రవచనాను గూర్చి అనగా తమ కొద్ది పాటి అవగాహనతో ఆ ప్రశ్నను వేసారు. ఉదాహరణకు జకర్యా 14:4 ఇలా ప్రకటిస్తోంది.

*"ఆదినమున యెరూషలేము ఎదుట తూర్పు తట్టున నున్న ఒలీవకొండమీద ఆయన పాదములుంచగా ఒలీవకొండ తూర్పు తట్టునకును పడమటి తట్టువకును నడిమికి విడిపోయి సగముకొండ ఉత్తరపు తట్టునకును సగముకొండ దక్షిణపు తట్టునకును జరుగును. గనుక విశాలమైన లోయ యొకటి యేర్పడును."*

గనుక అపొస్తలుల కార్యములు 1:6లో పునరుత్థానుడైన క్రీస్తు, రాజులకు రాజైన క్రీస్తు పాదాలు ఇప్పుడు ఒలీవల

కొండపై నున్నాయి. అపొస్తలులు ఆయనను ఇలా ప్రశ్నస్తారు. ప్రభువా ఇది ఇప్పుడా?

ఇది ఒక గొప్ప ప్రశ్న. దేవుని రాజ్యాన్ని గూర్చి అడిగి నందుకు యేసుక్రీస్తు వారిని గద్దించలేదు. వాస్తవంగా భూమి మీద అక్షరార్థంగా నున్న దేవుని రాజ్యాన్ని గూర్చి వారి తలంపు సరియైనదే; కాని దేవుని రాజ్యాపు సమయం (వేళలు) గూర్చి వారి ఊహలు తప్పు.

దీని విషయం గూర్చి ప్రవక్తలకు తెలియదు, చూడలేదు. ప్రభువు మొదటి, రెండవ రాకడల మధ్య క్రొత్తదేదో తప్పకుండ ఉంటోంది; – అది సంఘ యుగం. ఈ యుగంలో అనగా కృపాయుగంలో– విమోచన సందేశం కేవలం ఇశ్రాయేలు పండ్రెండు గోత్రాలకే గాక ప్రపంచంలోని అన్యులందరికి అందించబడుతోంది.

<u>**ఒక మృదువై హెచ్చరిక:**</u> దేవుని రాజ్యాము భూమిపై స్థాపింపబడుటను గూర్చిన మందలింపును కనీసం నీవు ఒక్కమాటయైన వినకపోయినా, యేసుక్రీస్తు అపొస్తలులను మరియు అందరిని ఆ రాజ్యానికి ఒక కాలాన్ని నిర్ణయించుట విషయంలో గద్దిస్తూన్నాడు. యదార్థంగా చెప్పలంటే ఈ గద్దింపు వారికి ఎంత అవసరమైయుందో సంఘానికి కూడ అంతే అవసరమైయుంది. యేసుక్రీస్తు గద్దింపును ఎవరు పట్టించు కోకుండ వదలిపెట్టుచున్నట్లు కనబడుతుంది.

ఉదాహరణకు: ఇది జరిగిన కొన్ని దశాబ్దల తరువాత, 1900 సంవత్సరాల క్రితం అనేక మంది థెస్సలొనీకయు సంఘస్తులు యేసు తిరిగి వస్తున్నడని భావించి వారి ఉద్యోగాలు విడిచిపెట్టి బ్రతుకుటకు ఇతరులపై ఆధారపడ్డారు. పౌలు తన పత్రికలో వారిని సవాలు చేస్తూ (3:10)... "వారు పని చేయడానికి సిద్ధమనస్సు లేకపోతే వారు తినుటకు కూడా అర్హత లేదు" అని అన్నాడు.

– మన స్వంత అమెరికా చరిత్రలో (1800 సం॥లలో) మిల్లేరైట్స్ (సెవెన్త్ డే అడ్వెంటిస్టు ఉద్యమ నాయకులకు మార్గదర్శకులు) రెండవ రాకడ నిమిత్తం. ఒక తేదీ తర్వాత, మరొతేది నిర్ణయించడం తరువాత నిరాశ చెందడం జరిగింది.

– నేను ఒక వార్త పత్రికలో ఇలా చదివాను– ఒక స్త్రీ, తన తోటి వారితో కలిసి ఒక కొండపైకి వెళ్ళి (పశ్చమంలో) ఒక తెల్లని అంగీని ధరించుకొని, తనకు ప్రపంచం సమాప్తి యవుతుందని ఇవ్వబడిన దర్శనం కొరకు ఎదురుచూడ సాగింది.

–1988 సంవత్సరాలకు మునుపు కొరియా విశ్వాసులను ఒక మనుష్యుడు క్రీస్తు 1988 సంవత్సరంలో ఎందుకు తిరిగి వస్తాడోయని కారణాలను వ్రాసిన శక్తివంతమైన వాదనలకు మోసపోయారు. వారు తమ ఆస్థులను అమ్ము కొన్నారు. ప్రజల మధ్య నున్న గందరగోళం చాల భయం కరంగా ఉండెను, సంఘనాయకులు తమ విశ్వాసాన్ని కోల్పోయారు. 1989 జనవరి మాసంలో అనేకులు కోపావేశం, నిరాశ, భ్రాంతికి లోనయ్యారు. మా సంఘంలో ఆ నెలలో జరిగిన ఆరాధనలో మోసపోయిన కొరియా విశ్వాసులను జ్ఞాపకం చేసుకొని వారి కొరకు ప్రార్థించాము ( అపొ కార్య 1:7).

సంఘం ఎత్తబడుటను గూర్చి మనం ఒకే విషయాన్ని చెప్పాలి. "యేసుక్రీస్తు సంఘాన్ని నిన్న మద్యాకాశానికి తీసుకెళ్ళలేదు. కాని బహుశా ఈ రోజు తీసుకెళ్తాడేమో."

నీవు నేను ప్రవచనాలను గూర్చిన సత్యాన్ని నిర్ణయించ గల్గినప్పటికి, మనం సమయాన్ని నిర్ణయించలేము–వాటిని తెలుసుకొని నిర్ణయించవల్సింది తండ్రి మాత్రమే.

అయితే రెండవ రాకడ ఎప్పుడు రానైయుందో ఆయనకు ఎప్పుడో తెలుసు. అంత్యక్రీస్తు ఎవరోకూడ ఆయనకు తెలుసు. ముఖంపై ఆ మృగం ముద్ర వేయుబడుటయనే విషయం కూడా తండ్రికి తెలుసు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డ్ నంబర్ కూడా, ఈ భూలోకాన్ని అగ్ని గంధకాలతో ఎప్పుడు నాశనం చేస్తాడో కూడ తెలుసు. (ప్రకటన గ్రంథంలో చెప్పబడిన రీతిగా) ఎప్పుడు నూతన ఆకాశం, నూతన భూమి అనగా నీవు, నేను విశ్వాసు లందరు నిత్యానందంలో యుంటారో కూడా ఆయనకు తెలుసు.

<u>**శక్తి**</u>

అపొ.కార్యము 1:7 వచనం ప్రకారం తండ్రి ప్రపంచం

మరియు ఊహించజాలన్ని అద్భుతమైన సంఘటనలన్నింటిపై పూర్తి స్వాధీనాన్ని కల్గియున్నాడు. ప్రియ క్రైస్తవుడా, తండ్రి నీ జీవితంపై కూడ కొద్దిపాటి స్వాధీనమే కల్గియుండటం సాధ్యమా?

గత తరంలో ప్రసంగశాస్త్ర నిపుణుడు క్యాంప్‌బెల్ మార్గన్ యొద్దకు ఒక స్త్రీ వచ్చింది. ఆమె ఆయన కూటం ఒకటియైన తర్వాత వణుకుతున్న చేతులతో ఆయన యొద్దకు వచ్చి ఇలా అడిగింది– డా॥ మార్గెన్, దేవుడు నా అతి చిన్న సమస్యలపై కూడా ఆసక్తిని కల్గియుంటాడా?

ఆయన ఇలా ప్రత్యుత్తర మిచ్చాడు, ప్రియమైన ఓ స్త్రీ దేవునికి నీ సమస్య ఏదైనా అసాధ్యమైనదని నీవు అను కుంటావా?

త్వరలోనే శ్రమల ననుభమించనైయున్న ఈ శిష్యులకు, ఈ విషయం ఎంతో గొప్ప ఊరటనిచ్చియుండాలి– అదేమనగా తండ్రియే చరిత్ర సంఘటనలను నిర్ణయిస్తాడు: కేవలం ఆయ మాత్రమే కాలంపై అధికారం కలిగి సార్వభౌమునిగా సకల ఆధిపత్యం కలిగి ప్రతి దానిని నిర్ణయిస్తాడు.

**అయితే మీరు శక్తి నొందెదరు......**

ఏడవ వచనం నుండి 8వ వచనం– నిజానికి చాల ఆసక్తిదాయమైయుంటోంది. ఈక్రింది వచనాలను చూడు:

> **"ఆకాలములను సమయములను తండ్రి తన స్వాధీన మందుచ్చుకొనియున్నాడు; వాటిని తెలిసికొనుట మీ పనికాదు."**

అయితే అను పదం గ్రీకు భాషలో అల్లా యనియుండి "దానికి వేరుగా" యని అనువదింపబడాలి. మరోమాటలో చెప్పాలంటే, భవిష్యత్ కార్యాలు తెలుసుకోవడం లేదా ఎప్పుడు నెరవేరతాయోయనేది మీకు సంబంధించిన విషయం కాదు, అయితే మీరు తెలుసుకోవలసింది వేరే ఉంది. అయితే, మరో విధంగా "నీ మనస్సు వేరే వాటితో నింపబడియుండవలసి యుంది; మరియు రానైయుంది కూడ మరొకటి ఉంది. యేసుక్రీస్తు ఇలా అంటాడు, "వాగ్ధానంను గూర్చి నన్ను చెప్పనియ్యండి" –ఎనిమిదవ వచనం "అయితే మీరు శక్తి నొందెదరు."....

ఈ వాగ్ధానం భవిష్యత్ కాలంలో చూపబడింది. దేనికొరకు ఇది అవసరమైయుంది? "మేము వెళ్ళ దానికి సిద్ధంగా ఉన్నాం" "మేము ఏమి చేయాలి" అని పేతురు పాటు అందరు చెప్పియుండాలి.

–పరిశుద్ధాత్మ నీ జీవితంలో పనిచేయకపోతే– మిగత వాక్య భాగాన్ని నీవు నెరవేర్చలేవు–యేసుక్రీస్తు సువార్తతో నీ తరాన్ని నీవు ప్రభావితం చేయలేవు.

ఒకవేళ పరిశుద్ధాత్మ వారిపై దిగిరాకున్నట్లయితే వారు శక్తిహీనులే.

పరిశుద్ధాత్మ మనకు పూర్తిగా అవసరమైయున్నాడని మనం చెప్పలేకపోవడమే మన విశ్వాసుల యొక్క సమస్య.

దేవుడు శూన్యం నుండి సృష్టిని చేసాడు–మనం కూడా ఉట్టి వారమని గ్రహించినప్పుడే, మనల నుండి కూడా ఆయన యేదో ఒక దానిని రూపొదించగలడని మతోదార్ధరకుడు మార్టిన్ లూథర్ అంటాడు.

గాలి వీచుచున్న ఆ పర్వతంపై నిలుచున్న ప్రతి శిష్యుడు తాను ఉట్టివాడుయని నేను నమ్ముతాను! కేవలం విజ్ఞానం, మనోబలం సమర్పణ కంటే వారికి అవసరమైందేదో ఉందని నేను నమ్ముతాను.

ఇటీవల విద్యుత్ కొరత యున్నప్పుడు, విద్యుత్ శక్తి యొక్క ప్రాముఖ్యతను గూర్చి మనం జ్ఞాపకం చేయబడ్డాం. నాకు విద్యుత్ శక్తియంటే ఎంటో తెలియదు. నేను విద్యుత్‌ను చూడలేదు. అయితే అది నాకు తప్పకుండ అవసరమైయుంది. వాస్తవానికి థామస్ ఎడిసన్ గౌరవార్థం మనకు ఒక జాతీయ సెలవు దినం ఉండాలని నేను భావిస్తాను. – నేను ఆ మనుష్యుని ప్రేమిస్తాను.

మనకు ఎన్ని అందమైన పరికరాలున్నప్పటికి అ అదృశ్య

శక్తి లేకపోతే ఇవియన్ని ఒక అట్టపెట్టిలా ఉండిపోతాయి.

పరిశుద్ధాత్మను గూర్చి టోని ఇవాన్ ఒకఅత్యద్భుతమైన విషయాన్ని మనకు తెలియచేస్తాడు. మనమందరం ఈ విద్యుత్ పరికరాల్ల ఉన్నాం. – మనం శక్తివంతమైన సేవ చేయు నిమిత్తం అన్ని పరికరాలు, సాధనాలు ఇవ్వబడ్డాయి–అయితే అంతర్గతంగా అవసరమైన శక్తి మనయొద్ద లేదు. మనం మన స్వంతంగా పనిచేయు నిమిత్తం రూపొందించబడలేదు. మనలో ఒక డైనోమా పనిచేస్తుండాలి– ఇది మన గ్రహింపు, దృష్టి కంటే అతీతమైంది.

__వ్యక్తి!__

8వ వచనంలో ఉపయోగింపబడిన పదం–శక్తి– గ్రీకు పదం ద్యువామిస్ డైనమటా యనే భావాన్ని అర్ధాన్ని తెలియ పరుస్తోంది. ఇప్పుడు ఎనిమిదవ వచనం కొనసాగించు.

పరిశుద్ధాత్మ మీ మీదకు వచ్చినప్పుడు... (అపో. 1:8)

***"అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు. గనుక మీరు యెరూషలేములోను యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను."***

ప్రభువు ఇది అపొస్తలులకు ఇచ్చిన వాగ్ధానం– "పురుషులారా మీరు డైనమైట్‌ను తీసుకోనైయున్నారు; ఇది జీవితంలో ఒక విప్లవాన్ని కల్గించేపదం, ఇది మనలను పనిచేయించే ఒక శక్తికి ఆధారం. అయితే ఇది ఒక అవ్యక్తమైన శక్తి గాదు గాని, ఇది ఒకవ్యక్తి."

ప్రస్తుతం గుర్తుంచకొండి, అపొస్తలులు, పరిశుద్ధాత్మ కొరకై కనిపెట్టుకొనియున్నారు. ప్రభువు ఆరోహణంపై ఆధార పడి పరిశుద్ధాత్మ అవరోహణయుంటోంది. –ప్రభువు ఇప్పటికే దానిని వారికి బోధించాడు. ప్రభువు యొక్క ఆరోహణం తదుపరి వచనంలో ఉంది. పరిశుద్ధాత్మ ఆగమనం తదుపరి అధ్యాయం లో నివేదింపబడుతోంది.

పరిశుద్ధాత్మ అంతర్గతంగా నివసించుట యనునది మారు మనస్సు ద్వారా జరుగుతోంది. 1 కొరింథీ12:13లో ఇలా వ్రాస్తాడు.

**"మనమందరముఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మీయందే బాప్తిస్మము పొందితిమి..."**

ఇది ఆధ్యాత్మక ఫలితంగాదు. ఎందుకనగా, వారి సహవాసంలో అనేక మంది కలహములతో నుండి శరీరాను సారులైయున్నరు. వాస్తవానికి, ఈ శిష్యులను నీవు పరిక్షించి నట్లయితే, బలహీనతలున్నప్పటికి వారిలో అపార్థులున్నప్పుడికి, వారికి చదువులేక పోయినప్పుడికి, వారిలో వైఫల్యాలున్నిప్పుడికి వారు పరిశుద్ధాత్మను పొందుకొనియున్నట్లు నీవు కనుగొంటావు. కృప గల దేవుడు మంటితో చేయబడిన ఈ సామాన్య మనుష్యులను దేవుని ఆత్మచే నింపటాన్నిబట్టి వారు, మనం, ఆయన ఆజ్ఞను అమలుపరచగల్గాం.

ప్రస్తుతం, దీనిని జాగ్రతగా ఆలకించండి. శక్తియనేది ఒక వ్యక్తి – శక్తితో నింపే పరిశుద్ధాత్మ అన్నింటికి మూలం. అనగా, నా ప్రియస్నేహితుడా, శక్తి కొరకు నీవు ప్రార్థించ నవసరం లేదు. నీవు కేవలం ఆ వ్యక్తికి సమర్పించుకో. పరి శుద్ధాత్మ రావాలని నీవు బిగ్గరగా ఏడ్వనవసరంలేదు; పరి శుద్ధాత్మ దిగి రావాలని నీవు ఏడ్చి, ఉపవాస ముండనవసరం లేదు. ఇప్పుటికే వచ్చి యున్న ఆత్మకు నిన్ను నీవు సమర్పించుకో.

__ప్రాధాన్యం!__

ఈనాడు పరిశుద్ధాత్మను గూర్చి మరో తప్పుడు అభిప్రాయం మనమధ్య ఉంది. పరిశుద్ధాత్మ ఆగమనంతో సమస్తం సమాప్తమౌతోందన్న భావముంది.

పరిశుద్ధాత్మను నేను అనుభవించాలియని ఎవరో ఒకరు చెప్పడం నీవు వినియుంటావు!

అలా చేయడం వలన నేను కొన్ని వరాలను నేను అనుభవించగలను. నేను జయశాలినికాగలను లేదా నేను స్వస్థపర్చబడగలను..."

వాస్తవానికి, ఎనిమిదవ వచనం లో "మీ" మాట తరువాత ఫుల్‌స్టాప్‌గాని, కామాగాని లేదు, గాని ఉద్యమాలన్ని దాని చుట్టే కేంద్రకృతమైయున్నాయి. ఒకసారి తిరిగి 8వ వచనం చూడు.

**....పరిశుద్ధాత్మ మీ మీదకు వచ్చినప్పుడు....**

ఇది విశ్వాసి పరిశుద్ధాత్మ కొరకు చేసిన ప్రయత్నం ముగిసిపోవుటను సూచిస్తుంది.

వాస్తవానికి తనను తాను ప్రకటించుకొను నిమిత్తం పరిశుద్ధాత్మ దిగిరాలేదు. యేసుక్రీస్తు యోహాను 16వ అధ్యాయములో నేను తండ్రియొద్దకు ఎక్కిపోతాను, ఆయన (పరిశుద్ధాత్మ) దిగి వాస్తాడు మరియు ఆయన దిగివచ్చినప్పుడు, ఆయన నన్ను మహిమ పరుస్తాడు."

అంటే, ఆత్మ దేవుడు దేవుని కుమారుని కంటే తక్కువ విలువ గలవాడని అర్థం కాదు. వారు ఇద్దరు సమానంగా దేవుడే. ఇది తత్వమునకు చెందిన విషయము కాదు. ఇది కార్యచరణకు సంబంధించినదైన విషయమే! ప్రభువును ఘనపరచి, మహిమ పరచడమే పరిశుద్ధాత్మని యొక్క ప్రాధమిక కార్యం, కర్తవ్యం. మరో విధంగా చెప్పాలంటే యేసుక్రీస్తు యొక్క రక్షణార్థమైన పరిచర్యను బహిర్గతపరిచే సాధనమే పరిశుద్ధాత్మ దేవుడు.

ప్రపంచములో నేటి వ్యాపారధోరణిలో, వ్యాపార ప్రతినిధులను మహిమపరచటం గాదుగాని, ఆ వస్తువును ఘనపరచి హెచ్చించడమే. ఒకవేళ ఆ వ్యాపార ప్రకటన నిజంగా మంచిదైతే, నీ మనస్సులో ఆ వస్తువు పేరుతో బయటకు వెళ్తావు అంతేగాని ఆ వ్యాపార ప్రకటన చేసిన సంస్థ పేరుతో గాదు. గాని అసలు ముఖ్య విషయం ఎనిమిదవ వచనంలో ఉంది.. **మీరు నాకు సాక్ష్యులై యుందురు....**

దేవుని ఆత్మ దిగివచ్చుటచే నీవు శక్తి పొంది, కుమారుని పక్షంగా నీవు సాక్షి మివ్వగలవు.

8వ వచనం చూడు. పరిశుద్ధాత్మ మీ మీదకు వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు; మరియు... తత్ఫలితముగా... మీరు శక్తి నొందెదరు. గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకు నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను.

మన తదుపరి చర్చలో ఈ ప్రపంచీకరణలో మన ప్రాధమ్యం మన ప్రణాళికను చూద్దాం.

లూకా ఉదంతము మనలను ఒక కోర్టు ఆవరణలోనికి ప్రవేశపెడ్తుంది మరియు క్రీస్తుయేసు మనలకు ఎందుకు లాయర్లుగా, జడ్జీలుగా ఉండమని కొరలేదో మనం గ్రహించ గల్గుతాం. మానవచరిత్రయనే కోర్టు గదిలో మనం సాక్ష్యులుగా ఉండు నిమిత్తం మనం పిలవబడ్డాం.

## ముగింపు

అరిస్టాయిడ్ యనే ఒక రాజకీయవేత్త యొక్క రచనలతో నన్ను ముగించనీయి. అతడు క్రైస్తవుడు కాకపోయినా **"ద అపాలజీ ఆఫ్ అరిస్టాయిడ్"** యన్న శీర్షికతో ఉన్న పుస్తకంలో అతడు క్రైస్తవులను గూర్చి ఇలా వ్రాస్తాడు. క్రైస్తవులు ఇతరుల పట్ల తమకున్న ప్రేమను బట్టి వారినికూడా క్రైస్తవులు కమ్మని బ్రతిమాలుతారు; వారు అలా చేసినప్పుడు, ఏలాంటి తారతమ్యం లేకుండా వారిని సహోదరులు యని పిలుస్తారు. వారు అన్యదేవతలను పూజించరు; వారు వినయ విధేయతలతో నడుస్తారు. వారి మధ్య పేదవాడు అవసరతలో నున్నప్పుడు, వారు రెండు, మూడు దినాలు ఉపవాసముండి ఆ పేదవారికి తగిన ఆహారం సమకూరుస్తారు. నిస్సందేహంగాతమ మెస్సీయా యొక్క ఆజ్ఞను పాటిస్తారు; వారు యదార్థంగా తమ ప్రభువు ఆజ్ఞాపించినట్లు యదార్థంగా సామ్యంగా నడుచుకుంటారు. వారికి లభ్యమైన భోజన, పానాదులనుబట్టి దేవునికి స్తుతులు చెల్లిస్తారు. మరియు వారి సభ్యులలో ఎవరైన నీతిపరుడైన వ్యక్తి ఈ లోకం నుండి వెళ్ళిపోతే, దేవునికి ఆయనను గూర్చి స్తుతులు చెల్లిస్తారు. గనుక క్రైస్తవుల చట్టం, మరియు వారి ప్రవర్తన ఈ విధంగా ఉంటోంది.

గనుక ప్రియ క్రైస్తవుడా, క్రీస్తు నందు గల దేవుని కుటుంబంలో మొదటి శతాబ్ధము నుండి ఇరవై శతాబ్దం వరకు వారు తమ సవాలును అలాగే ఎదుర్కొంటారు. వారు తాము మారు మనస్సు పొందిన మరుక్షణం నుండి, మనం వాక్యం కేవలం చదువుతున్నామా, లేక కంఠపాటం చేస్తున్నామా, ఆనందిస్తున్నామా, లేదా దానిలో జీవిస్తున్నామా? నడుస్తున్నామా? మన నాయకుని నుండి వచ్చిన ఉత్తరం ప్రకారం జీవిస్తున్నామా?